తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 28-02-2024 | పేజీల్-12

## వెస్ట్రన్ ఆస్ట్రేలియా బృందంతో మంత్రి దామోదర చర్చలు

### అక్కడి పారామెడికల్ ఉద్యోగావాకాశాలపై ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి26: హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సండర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లో మంత్రితో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్

మిగతా 2లో..

## మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కేసీఆర్

### అందుకే అవినీతి కేసులు చెల్లుచీటి
### ఇండియా కూటమి నేతలు టార్గెట్‌గా కేసులు
### కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి26: ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కూటమి నేతలపై కేసులు పెడుతున్నారని అన్నారు. కెసిఆర్‌పై పదేళ్లలో ఒక్క కేసు పెట్టలేదన్నారు. కవిత కేసు కూడా కేవలం ఐ వాష్ లాంటిదన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి సరైనోడని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముద్దుబిడ్డ మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి మద్దతిచ్చే పార్టీల నేతలే టార్గెట్‌గా మోదీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, ఎన్సీపీ, విపక్ష నేతలే టార్గెట్‌గా బీజేపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయిందని అన్నారు. బీఆర్ఎస్‌ను బెదిరించేందుకే ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంను సాకుగా వాడుకుంటున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో మొదట వేటు వేయాల్సింది లెఫ్టినెంట్ గవర్నర్ పైనే అని చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కాపాడింది ఎవరు? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న కారణంగానే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. లీడర్ లేని పార్టీగా బీఆర్ఎస్ తయారైందని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్ రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించారని చెప్పారు. బిజీగా

మిగతా 2లో..


## మరో ముగ్గురు ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి26:రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 ఐజీగా రంగనాథ్, టీఎస్ న్యాబ్ ఎస్పీగా శరత్ చంద్ర పవార్, ఆర్గనైజేషన్స్ ఐజీగా విశ్వప్రసాద్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఏడుగురు ఇన్స్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గోపాలపురం ఎస్‌హెచ్‌ఓ తవిటి నర్సింగ్ రావును చార్మినార్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. మల్టీ జోన్ 2లో ఉన్న పి.శ్రీకాంత్ రెడ్డిని గోపాలపురం ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. డొంగరి శ్రీనివాస్‌రావును ఎస్‌బికి అటాచ్ చేశారు. మారేడుపల్లి ఎస్‌హెచ్‌ఓగా వెంకటేష్‌ను, చాదర్‌ఘాట్ ఇన్స్‌స్పెక్టర్‌గా సంద్యాల సైదులు, గోపాలపురం ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా వెంకటరాములు, చాదర్‌ఘాట్ ఇన్స్‌స్పెక్టర్ ప్రకాష్ రెడ్డిని జోన్‌కు సరెండర్ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే రిలీవ్ అయి వారికి కేటాయించిన స్థానాల్లో చేరాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించండి

### మార్చి 31లోగా దరఖాస్తుల క్లియర్

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం
### క్రమబద్ధీకరణకు అనుమతించిన సిఎం రేవంత్
### దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో



హైదరాబాద్,ఫిబ్రవరి26: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం.. 31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదారులకు లాభం చేకూరనున్నది.

మిగతా 2లో..

## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

### అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి రాష్ట్రం
### కుంగిపోయిన మేడిగడ్డను ఎలా బాగుచేయాలో చెప్పరు
### బిజెపి, బిఆర్ఎస్ నేతలది కాంగ్రెస్‌ను తిట్టడమే ఎజెండా
### రాష్ట్ర అభివృద్ధిలో ఈ రెండు పార్టీలది ఒకటేబాట
### మోడీనే మరోమారు ఎందుకు ఎన్నుకోవాలో చెప్పాలి

### సింగరేణి కార్మికులకు కోటిబీమా పథకం ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి26:గత బిఆర్ఎస్ సర్కార్.. తన పదేండ్లలో ఎన్నడూ లేనంతగా వందేళ్ల విధ్వంసం చేసిందని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ నష్టాన్ని పూడ్చే ప్రయత్నంలో కసరత్తు చేస్తున్నామని అన్నారు. సింగరేణి కార్మికులు ఉద్యమంలో కీలకంగా ఉన్నారని.. వారికి ప్రమాద బీమాను కోటి రూపాయలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. బ్యాంకులతో ఎంఓయూ చేసుకున్నామని తెలిపారు. గత పాలకులు సింగరేణిని ప్రవేటు పరం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'మనం బ్యాంకులకు కట్టాల్సిన అప్పే

## జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్

### టీఎస్‌పీఎస్సీ వెబ్ నోట్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి26: జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెబ్ నోట్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటి ఫికేషన్ విడుదల చేసింది. ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాలు లీకైనందున గతంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నామని

మిగతా 12లో..

## కాంగ్రెస్‌లో చేరిన తీగల కృష్ణా రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి26: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత తీగల కృష్ణా రెడ్డి పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించండి




మొదటిపేజీ తరువాయి..

2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.

దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్ కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరింది.

అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించుకునేందుకు సర్కార్ మరోసారి అవకాశం కల్పించింది. అనధికార లే ఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇళ్లు నిర్మాణానికి అనుమతులు రాక, అటు అమ్ముకునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లే ఔట్లలో ఉన్న ఎ÷-లాట్లను క్రమబద్ధీకరించడానికి గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలం నుంచి ఈ పక్రియకు బ్రేక్ పడింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేం దుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అనుమతించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## కాంగ్రెస్‌లో చేరిన తీగల కృష్ణా రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తీగల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటూ తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కృష్ణా రెడ్డి ఆదివారం పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పంపారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 60 ఏళ్ల పోరాటంతో సాధించుకున్న రాష్ట్ర ప్రజలకు సేవ చేసేందుకు అప్పుడు బీఆర్ఎస్‌లో చేరినట్లు కృష్ణా రెడ్డి తెలిపారు. 2019లో ఎమ్మెల్యేగా



ఎన్నికై జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా పనిచేశారని తెలిపారు.గత కొంత కాలంగా పార్టీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రాంతానికి చేరడం లేదని కృష్ణా రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న నిజమైన కార్యకర్తలకు పార్టీలో సరైన స్థానం లభించడం లేదని ఆరోపించారు. "నా ప్రాంతానికి మెరుగైన సేవ చేయాలనే ఉద్దేశ్యంతో, కార్యకర్తల మనోభావాలతో ఏకీభవిస్తాను. నేను బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. ఈ ఐదేళ్లుగా నాకు మద్దతుగా నిలిచిన పార్టీకి, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని కృష్ణా రెడ్డి తన రాజీనామాను ఆమోదించాలని పార్టీ అధినేతను డిమాండ్ చేశారు.

## వెస్ట్రన్ ఆస్ట్రేలియా బృందంతో మంత్రి దామోదర చర్చలు

మొదటిపేజీ తరువాయి..

ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా **8515** మెడికల్ గ్రాడ్యుయేట్స్, **6880** మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు **22,970** మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబర్ జెడ్ సందర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోనీగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలు పాల్గొన్నారు.

## మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నానని చెబితే కవితకు ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి మినహాయింపు ఇచ్చినట్లు, హేమంత్ సోరెన్, సోనియా గాంధీ లాంటి మిగతా నాయకులకు ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని కాపాడింది బీజేపీనేనని చెప్పారు. అవినీతి పరులను ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు ఇచ్చిన వారిని కూడా వదలమని మందలించారు. తెలుగు రాష్ట్రాలకు బీజేపీ చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ వైపు ప్రజలున్నారని.. బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన భవిష్యత్తు ఏఐసీసీ అధిష్ఠానం, సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ తనను ఒక అస్త్రంగా వాడుకుంటుందేమోనని.. తనకు మంచి అవకాశం వచ్చే ఛాన్స్ ఉందని అద్దంకి దయాకర్ అన్నారు.



## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

రూ.70వేల కోట్లు ఉంది. మిగలు రాష్ట్రాన్ని అప్పుల సంక్షోభంలోకి నెట్టారు. ధనదాహానికి బలైన ప్రాజెక్టులను ఏం చేయాలో అర్థం కావడంలేదు. కుంగిన మేడిగడ్డను ఎలా బాగు చేయాలో సలహా ఇవ్వరు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు పెడ్తాం.. చర్చించేందుకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా? అని సవాల్ చేశారు. . గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలకు వివరిస్తున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. బిఆర్ఎస్, బిజెపి కలిసి కాంగ్రెస్ పై దాడి చేస్తున్నాయి. స్వార్థం కోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని వారి విమర్శలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. తెలంగాణను ఆంధ్రావాళ్ల కంటే ఎక్కువ విధ్యంసం చేసిన ఘనత కెసిఆర్ దే. ఇంకా బిఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్పి.. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు.. బిజెపి పాలనకు తేడా ఏముంది?. రాష్ట్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సహకరించడంలేదు. హైదరాబాద్ వరదల్లో మునిగితే.. కిషన్ రెడ్డి ఏం తీసుకొచ్చాడు. మూడోసారి మోడీని ఎందుకు ప్రధానిని చేయాలి.. ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి రైతులను కాల్చి చంపడానికా?' అని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి సంస్థ కూడా కీలక పాత్ర పోషించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ బీఆర్ఎస్ పాలనలో గత పదేళ్లు సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. 2014లో మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు తమ వంతు పాత్ర పోషించారని కొనియాడారు. గత 10 ఏళ్లు సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు రాష్ట్రాన్ని దివాళా తీయించిందని విమర్శించారు. 43 వేల మంది కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా పథకం వర్తిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా రూ.40 లక్షల బీమా పథకం అమలు చేస్తామన్నారు. సింగరేణి కార్మికులకు మొత్తంగా రూ.1.20 కోట్ల పరిహారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఇప్పటివరకు సైనికులకు మాత్రమే ఉందని, ఇప్పుడు సింగరేణి కార్మికులకు అంత మొత్తంలో ప్రమాద బీమా అమలు చేస్తున్నామని సింగరేణి ఎండీ బలరామ్ అన్నారు. పెద్ద మొత్తంలో సింగరేణి కార్మికులకు బీమా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు.

# దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

– డిప్యూటీ తహశీల్దార్ కౌశిక రెడ్డి
– మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్



**మనోహరబాద్ ఫిబ్రవరి 26.( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరబాద్ మండల డిప్యూటీ తహశీల్దార్ కౌశిక రెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేశ్, చేతులమీదుగా తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేవారు రిపోర్టర్లు మాత్రమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మనోహరబాద్ మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేశ్, రిపోర్టర్ శ్రీకాంత్ రిపోర్టర్ నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరు గ్రామానికి ఇసుక రవాణాను యధావిధిగా కొనసాగించాలి



**చేర్యాల ప్రజాజ్యోతి :** ఆకునూరు గ్రామానికి ఇసుక రవాణను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆకునూర్ పెద్ద వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోసోమవారం గ్రామంలోని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. చేర్యాల మండలంలోని ఆకునూరు పెద్ద వాగులో ఇసుకను గ్రామ ప్రజల అవసరాల కోసం పూర్వ కాలం నుండి ఇంటి నిర్మాణం, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అవసరాల కోసం నాటినుండి నేటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకుంటున్నామని, కానీ ఇటీవల అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న నెపంతో ఓ ట్రాక్టర్ ను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని కేసులు పెట్టి ఇసుక రవాణాను నిలిపివేయడంతో గ్రామంలో చేపడుతున్న నూతన ఇంటి నిర్మాణ పనులు, దేవాలయాల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ వాగు ఇసుక తమకు చెందకుండా అధికారులు షరతులు విధించి ఇబ్బందులకు గురి చేయడం సబాబు కాదన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు స్పందించి గ్రామానికి ఇసుక రవాణా ఎప్పటిలాగే యధావిధిగా కొనసాగించే విధంగా అధికారులు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం చేర్యాల తహసిల్దార్ కు కు వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో ఆకునూరు పెద్ద వాగు పరిరక్షణ కమిటీ నాయకులు బోయిని బాలయ్య, పుల్లని వేణు, అందే నాని బాబు, కడారి నరేష్, కన్నబోయిన శ్రీనివాస్, కోయినేని నర్సయ్య, ఎర్ర అశోక్, కడారి పరశురాములు, శెట్టే మల్లయ్య, కడారి బాలయ్య, చిగుళ్ల పోచయ్య, కడారి నరేష్, కడారి రాజు, మాద పరుశరాములు, అమరగొండ నర్సింహులు, అమరగొండ మల్లేశం, తోకల వెంకటేష్, కోయినేని శ్రీనివాస్, ఎండీ. అక్బర్, తోట శ్రీనివాస్, సూర్ణ సాయిలు, మాధ ఐలయ్య, అమరగొండ అయ్యల్లం, సిరిగిరి రాజు, గోనెపల్లి మల్లేశం, సుంకరి బాబురాజు, తోట శ్రీనివాస్, తాటికొండ రాజయ్య, కడారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని వినతి



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొన్ని సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తనకి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని కొండపాక గ్రామానికి చెందిన జంజీరపు బిక్షపతి ప్రజావాణిలో సోమవారం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నానని తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని నాయకులకు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఇల్లు ఇవ్వడం లేదన్నారు. కొండపాకలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించి కొంత మందికి కేటాయించారని కానీ అందులో కేటాయించిన వారు ఉండకుండా అద్దెకు ఇస్తున్నారని ఆయన వాపోయారు. అసలైన నిరుపేదలకు ఇల్లు కేటాయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. తనకు వెంటనే డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని ఆయన కోరాడు.

# రైస్ మిల్లును మూసేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** గ్రామం నడిబొడ్డులో ఉన్న రైస్ మిల్లు నుండి వెలువాడే దుమ్ము దూళి వల్ల గ్రామస్తులకు, రైస్ మిల్ చుట్టుపక్కల ఉండే ప్రజలకు శ్వాస పీల్చుకోవడం కష్టంగా మారిందని, అనేక రకాల శ్వాస సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయని బందారం గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామం మధ్యలో ఉన్న రైస్ మిల్లు ను తొలగించాలని సిద్దిపేట ప్రజావాణిలో గ్రామస్థులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో నడిబొడ్డున గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న రైస్ మిల్లు వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. ఇటీవల రైస్ మిల్లు ను మరింత విస్తరించడంతో దాని నుండి వెలువడే దుమ్ము ధూళి ఇండ్లలోకి వస్తున్నాయని, ఆ దుమ్ము ధూళి తో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ పాడవుతున్నాయని, వాటిని పీల్చుతున్న ప్రజలు ప్రాణాంతక వ్యాధులతో పాటు ఉబ్బసం వంటి వ్యాధులకు గురైతునట్లు తెలిపారు. అంతేకాకుండా గాలి కాలుష్యంతో పాటు నీరు కలుషితం కావడం వల్ల ప్రమాదకరమైన రోగాల బారిన పడి ప్రజలు అవస్థలను ఎదుర్కుంటున్నట్లు వాపోయారు. లక్షల పెట్టుబడులతో ఇండ్ల ను నిర్మించుకొని నివసించడానికి వీలు లేక ఇండ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పదుతుందని అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం పై ప్రజా భవన్ లో, పలుమార్లు ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన అధికారులు స్పందించడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బందారం గ్రామస్తులు మల్లారెడ్డి , కరుణాకర్ రెడ్డి , మల్లేశం , మాజీ ఉప సర్పంచ్ వెంకట్, పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగదేవపూర్, ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి ):** విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. జగదేవ పూర్ మండల కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2007-2009 సంవత్సరం లో ఇంటర్ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మండలంలోని మదన దుర్గమ్మ దేవాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంతో 16 సంవత్సరాల తరువాత నాటి వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ,వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని అన్నారు. ఇకనుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ ల్లో బంధించుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని ,విద్య బుద్దులు నేర్పిన గురువులు కళాశాల ప్రిన్సిపాల్ రాజన్న , ఉపాధ్యాయులు శ్రీనివాస్,శేఖర్,శ్రీనివాస్ రావు,స్వామి, లక్ష్మ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి మెమొంట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాజు రాము దాసు గోపాల్ రెడ్డి నాగరాజు శ్రీను విష్ణు శ్రీను కనకయ్య, మహేష్ రెడ్డి. రామ్ సింగ్. భాస్కర్. పరమేశ్వర్. నరేందర్. కుమార్. పెద్దులు, శివకుమార్. శ్రీశైలం. శ్రీవాణి. రజిత. లతా. హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సాయం
# అందించిన యువ నాయకుడు యం రోహిత్ మహారాజ్

**బషీరాబాద్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కేంద్రాల్లో 11వ వార్డులో నివాసం ఉంటున్న సవబాయ్ జోగి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజు మృతి చెందారు వార్డు సబ్యులు అంబికా అంజి గౌడ్, ఆర్థిక గౌడ్, ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ కుమారుడు యం రోహిత్ మహరాజ్, అంతక్రియాలకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి భర్త కాశినాథ్ జోగికి,అందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రతాప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రిగా మళ్ళీ నరేంద్ర మోడీని గెలిపిద్దాం

– మాజీ మంత్రి ఈటల రాజేందర్





**తోగుట ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా ప్రధానిగా నరేంద్ర మోడీ నే గెలిపిద్దాం అనే లక్ష్యంతో బిజెపి తెలంగాణ. నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్ర లో భాగంగా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ప్రసంగించారు మోడీ పేద ఇంటి నుండి వచ్చిన బిడ్డ కాబట్టి పేదల కష్టాలు తీరుస్తున్నారు దేశంలో ఏ ఒక్కరూ ఇళ్లు లేకుండా ఉండకూడదు అని ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికీ 4 కోట్ల ఇల్లు కట్టించి ఇచ్చారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా అని కేసీఆర్ మోసం చేశాడు గ్రామపంచాయితీ సిబ్బందికి కూడా మోదీ డబ్బులు పంపించకపోతే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు చెట్లు లైట్లు మోరీలు రోడ్లు అన్నీ కేంద్ర నిధులతోనే వేస్తున్నారు. సఫాయి కార్మికుల కాళ్లుకడిగి గౌరవం పెంచితే, కేసీఆర్ 1700 మంది ఉద్యోగాలు తీసివేశారు కరోనా సమయంలో సమయంలో దేశానికి ధైరాన్ని అందించిన వ్యక్తి మోదీ దేశానికి వాక్సిన్ అందించారు కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు పేదవాడు అధికారంలో ఉంటే ఏం చేస్తాడో చేసి చూపించారు నరేంద్ర మోదీ 500 సంవత్సరాల క్రితం కూలగొట్టిన రామమందిరం తిరిగి నిర్మించారు అయోధ్యలో రాముడు ఉంటేనే దేశం క్షేమంగా ఉంటుంది అని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టారు ఒకప్పుడు భారతదేశం నుండి వచ్చారు అంటే విదేశాలలో చిన్న చూపు ఉండేది కాని ఇప్పుడు సగర్వంగా నేను భారతీయున్ని అని చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చారు పదేళ్లక్రితం హైదరాబాద్ పోవాలంటే బాంబులు పేలి చనిపోతారు అనే భయం ఉండేది మోదీ వచ్చాక బాంబుల మోతలు ఆగిపోయాయి కాంగ్రెస్ వాళ్లు వస్తే.. ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇస్తా అన్నారు. 4 వేల వృద్ధాప్య పెన్షన్ అన్నారు. 6 వేలు వికలాంగుల పెన్షన్ అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు బస్ ఫ్రీ పెట్టారు కానీ బస్సులు లేవు అన్యాయం లేకుండా పాలన సాగాలంటే మోదీ మళ్ళీ ప్రధాని కావాలి అందుకే ఈ విజయసంకల్ప యాత్ర చేస్తున్నాం మల్లన్నసాగర్ లో 9 గ్రామాలు మునిగిపోయాయి ఆ రైతులు అడ్డా మీద కూలీగా మారిపోయారు ఇళ్లు పోయిన వారికి 250 గజాల జాగా ఇస్తా అన్నారు ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి కలెక్టర్ ని తెచ్చి దొంగ పట్టాలు ఇచ్చారు ప్రాజెక్టులకి బిజెపి వ్యతిరేకం కాదు కానీ వెలకట్టలేని బంధం వదిలిపెట్టి వెళ్లిన కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా ఏమిటి మల్లన్న సాగర్ బాధితులను దిక్కు లేకుండా చేసింది కేసీఆర్ కాదా అని ఈటెల రాజేందర్ ప్రశ్నించారు కార్యక్రమానికి మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం జిల్లా జనరల్ సెక్రెటరీ విభీష్యన్ రెడ్డి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు మండల ఉపాధ్యక్షుడు స్వామి జిల్లా నాయకులు కత్తుల రమేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

– శివాలయం వద్ద మంచినీటి సౌకర్యం కోసం చర్యలు
– త్వరలోనే మరో రెండు గ్యారెంటీ పథకాలు
– తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి:-** గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం రోజు బొంకూరు గ్రామ శివారులోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కలగా మిగిలిపోయిన బిజ్వార్, బొంకూరు వంతెన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజలను నమ్మించేందుకు గత ప్రభుత్వం ఎన్నో తప్పుడు జీవోలను చూపించారని విమర్శించారు. ఖజానాలేని జీవోలతో ఏమి అభివృద్ధి చేయలేమన్నారు. ప్రస్తుత వేసవిలో గ్రామాలలో మంచినీటి సదు-పాయంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. మధ్యధళారులు లేకుండానే 6 గ్యారంటీ పథకాలు ప్రతి పేదవాడికి నేరుగా అందుతాయి అన్నారు. శివ స్వాముల విన్నపం మేరకు ఆలయం వద్ద మంచినీటి బోరు పంపురూ మంజూరు చేసేందుకు అధికారులను ఆదేశించారు. బిజ్వార్ కాగ్నా నదిలోని నీటిలో దాటుతోన్న మహిళా భక్తులు,ఇట్టి కార్యక్రమంలో రాములు, బోయిని శ్రీనివాస్, పలువురు శివ స్వాములు,యువకులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# రూ.24.35 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

– పర్చువల్ ద్వారా పనులు ప్రారంభించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ





**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** వికారాబాద్ రైల్వే స్టేషన్ 24.35 కోట్లతో అభివృద్ధి చెందనుంది. కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ భారత స్టేషన్ స్కీం కింద వికారాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్ విధానం ద్వారా స్కీమును వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి రూ. 24.35 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరు అయిన నిధులతో రైల్వే స్టేషన్ ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి ఎసి గది నిర్మించనున్నారు. ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ప్లాట్ ఫామ్, టాయిలెట్స్ నిర్మాణాలు, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ లో అధునాతన పబ్లిక్ అనౌన్స్మెంట్ విధానం, ఎల్ఈడి డిస్ప్లే తో స్టేషన్ పేరు కలిగిన బోర్డులు, వినియోగదారులకు అనుకూలమైన సూచికల ఏర్పాటు వంటి అదనపు సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వికారాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ ఎంపీ బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం





**బషీరాబాద్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవాంద్గీ గ్రామ కాగ్నానది ఒడ్డున ఉన్న శివాలయంలో శివ స్వాముల దీక్షలో భాగంగా సోమవారం రోజు దేవాలయ ప్రాంగణంలో శ్రీ శివపార్వతుల కల్యాణంని తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహారాజ్ కుటుంబసభ్యులు కళ్యాణ దాతగా శివపార్వతుల కల్యాణన్నీ నిర్వహించారు, ఉదయం బషీరాబాద్ మండల కేంద్రంలో, నవాంద్గీ గ్రామంలో శివపార్వతుల పల్లకి సేవ ఊరేగింపు, తర్వాత శివపార్వతుల కళ్యాణన్ని యువ నాయకుడు యం రోహిత్ మహరాజ్,బషీరాబాద్ ఎంపీటీసీ 2 రేఖ పవన్ ఠాకూర్ చేతుల మీదుగా పండితులు శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిపించారు, తర్వాత శివ భక్తులకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు, ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామాల శివ స్వాములు, నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తెలంగాణ లో 25 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

– దోమ మండల్ బీసీ జాతీయ అధ్యక్షుడు గోవర్ధన్



**దోమ,ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో ఖాళీ ఉన్న 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని జాతీయ బీసీ సంఘం దోమ మండల అధ్యక్షుడు గోవర్ధన్ అన్నారు. గత ప్రభుత్వంలోని పది సంవత్సరాల నుంచి మెగా డీఎస్సీ ప్రకటించడం లేదని చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులు గా మిగిలిపోయారు,కావున వెంటనే టెట్ నిర్వహించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం.నోటిఫికేషన్ కోసం హైదరాబాదులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేయడం జరిగింది.కావున టెట్ నిర్వహించాలని నిరుద్యోగులతో కలిసి విద్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని తెలిపారు.

# పరిగి డిఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల ఐక్య వేదిక



**పరిగి, ఫిబ్రవరి 26: (ప్రజా జ్యోతి)** పరిగి డీఎస్పీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి పిర్యాదు చేశారు. భూ వివాదలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో అంటకాగుతూ బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఖాస్తు విడిపించి అధికార పార్టీ భూ కబ్జాదారులకు భూమి కబ్జా ఇప్పించి, అవినీతి అక్రమాలకు పాల్పడిన పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు అందించిన ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# పేద విద్యార్థులను ప్రోత్సహించడమే జెకె ఎంఆర్ఎఫ్ ముఖ్య ఉద్దేశం

## బిజెపి నాయకుడు చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** పేద విద్యార్థులను ప్రోత్సహించడమే తమ సంస్థ జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని బిజెపి నాయకుడు, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్లో పేద విద్యార్థులకు జెకె ఎంఆర్ఎఫ్ ఫౌండేషన్ తరపున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 1200 మంది విద్యార్థులకు పేద 2,500 రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తాను అమెరికాలో చదువుకునేటప్పుడు భారతీయులను చిన్న చూపు చూసేవారని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత అమెరికా తో పాటు ప్రపంచ నలుమూలల దేశ ప్రతిష్ఠ పెరిగిందన్నారు. తమందరం ప్రధాని మోడీ అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి ప్రధాని మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, శివరాజ్, కే పి రాజు, వివేకానంద రెడ్డి, కొండ బాలకృష్ణ రెడ్డి, జెకె ఎంఆర్ఎఫ్ ప్రతినిధులు రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.

# రైతులకు శాపంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు

## – సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలు రైతులకు శాపమని, ఆ చట్టాలు అమలైతే రైతులను మ్యూజియంలోనే చూడాల్సి వస్తుందని రైతుల పాలిట కేంద్ర ప్రభుత్వం శాపంగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ అన్నారు, సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వె-ంమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు న్యాయబద్ధంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతులను అణచివేసేందుకు రబ్బర్ బులెట్ తో టియర్ గ్యాస్ వదులుతూ బాష్పవాయువు గోళాలు వదిలి రైతు శుభకరన్ సింగ్ హత్య కేంద్ర ప్రభుత్వం హత్య అని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు, చనిపోయిన రైతు కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందన్నారు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు అన్నారు, కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలతో అన్నదాత హరిగోశపడుతున్నారన్నారు, కేంద్రం బలవంతంగా రుద్దబోతున్న రైతు వ్యతిరేక చట్టాలు అమలు అయితే రైతుల పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు, కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వ్యవసాయం వెళ్లే విధంగా చట్టాలు తీసుకువచ్చారన్నారు,డాక్టర్ స్వామినాథన్ కమిటీ సూచించిన సిఫారసులను అమలు చేయాలని కోరారు. పంటలకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కారు దిగివచ్చే వరకు రైతులు సమష్టిగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, బషీర్, పిర్ మహమ్మద్, వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్, సిపిఐ నాయకులు అనంతయ్య, నర్సింలు, అబ్దుల్లా, చంద్రయ్య, రాజు, శ్యామ్, జగదంబ, పుష్ప, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో పటిష్టమైన బందోబస్త్

## – జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో పాటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీఎన్ కోటిరెడ్డి తెలిపారు. జిల్లాలో ని అన్ని పరీక్షల కేంద్రాల దగ్గర 144 సెక్షన్ ఉంటుంది. కావున ఎవ్వరు కూడా పరీక్ష కేంద్రాల దగ్గర గుమికూడవద్దు, ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కలలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలు పరీక్ష ల సమయం లో మూసి వేయలి,వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో 11, పరిగి సబ్ డివిజన్ పరిధి లో 9 మరియి తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో 9 మొత్తం జిల్లాలో 29 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. పరీక్ష కేంద్రాలలోకి ఎవ్వరికి కూడా సెల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

# బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా అనంతగిరి అటవీ ప్రాంతంలో వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 26 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ప్రాంతల నుండి ఆసరా పెన్షన్లు, భూ సమస్యలపై మరియు ఇతర సమస్యలకు సంబంధించి మొత్తం 35 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి, పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 26 :** పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భర్త వేదింపులకు, ఇతరుల వేదింపులకు సంబందించి, దొంగతనం సంఘటన గురించి , వడ్ల వ్యాపారి రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వక పోవడం గురించి, భూ వివాదాలు మరియు ఇతర అంశాల గురించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

### గ్రామ అభివృద్ధి కొరకు
## సీసీరోడ్డుకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 26:** అలంపూర్ నియోజకవర్గంలో ఎర్రవల్లి మండలం ఆర్. గార్లపాడు గ్రామంలో,మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం లో భాగంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ,సంపత్ కుమార్ ప్రోత్సాహంతో ఐదు లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్, ఇట్టి కార్యక్రమంలో రుక్మందర్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ,రాజు, అల్లా బాకష్.మాలిక్. మొయి-ఎనుద్దీన్, శేశికాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలి

– గద్వాల జిల్లా డిఎల్ పిఓకు ఐఎఫ్టియు వినతిపత్రం



**గద్వాల్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఐదు నెలలు అవుతున్న ఇంతవరకు ఏమాత్రం జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వారి యొక్క జీతాలను మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ స్థానిక సంస్థల కి వినతిపత్రం ఇచ్చారు.అతి తక్కువ వేతనానికి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు దాదాపు రెండు నెలల నుండి ఐదు నెలల జీతాలు రాలేదు.వారికి నెల వేతనం కేవలం 9500 మాత్రమే అవికూడా సమయానికి రాకపోవడంతో కార్మికులు, వారి కుటుంబం పోషణ విషయంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కొట్టుమిట్టాడుతున్నారు. కనుక ప్రభుత్వం కార్మికుల విషయంలో వారి యొక్క జీతాలను వేయాలని,లేదంటే వారు పని చేయలేని స్థితిలోకి వెళుతున్నారు.ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి లకు, ఎంపీడీవోల ఎంపీవో ల కు చెపితే గ్రామ పంచాయతీ అకౌంట్ లో డబ్బులు లేవు అంటూ తప్పించుకుంటున్నారు.కావున వీరికి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలోఉప్పేరు కృష్ణ . పూడూరు రాఘవేంద్ర.ఈశ్వర్, రవికుమార్ ,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

### అయిజ మండల కేంద్రంలో
## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి హరీష్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)ఫిబ్రవరి 26:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ..అయిజ మండల కేంద్రంలో దాదాపుగా ఆరు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన ఉన్నతాధికారులు ఏమాత్రం స్పందన లేదు,అయిజ మండలంలో 1 ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే 3 ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ఉన్నప్పటికీ దాదాపుగా 800 లేదా 1000 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకొని డిగ్రీ చదవడానికి విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు.ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు డిగ్రీని అభ్యసించడానికి ఐజ మండల చుట్టుపక్కల గ్రామాల నుంచి శాంతినగర్ లేదా గద్వాలకి అలాగే వనపర్తి పెబ్బేర్ మహబూబ్నగర్ వంటి దూరప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ విద్యను అభ్యసిస్తున్నారు.అయితే అమ్మాయిలు అంత దూరం వెళ్లి చదువుకోలేక దగ్గర్లోని ప్రైవేట్ డిగ్రీ కాలేజీలలో ఫీజులు కట్టలేక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేకపోవడంతో విద్యను మధ్యలోనే బందు చేస్తున్నారు. కూలి పనికి పెయింటింగ్ పనికి ఒకరు ఒకరు ఒక విధమైన పనికి వెళ్తున్నారు,కాబట్టి విద్యార్థుల విషయంలో వచ్చే సంవత్సరం 2024-25 సంవత్సరంలో అయినా అయిజ మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్ యు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చందు,చరణ్ .సందీప్. అబ్దుల్ . తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్
## నాయక్‌ను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి) :** బిజెపి రాష్ట్ర నూతన ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా కల్వకుర్తి ప్రాంతానికి చెందిన డాక్టర్ కళ్యాణ్ నాయక్ నియమితులైన తర్వాత మొదటిసారి కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయానికి రావడంతో కల్వకుర్తి బిజెపి నాయకులు అయోధ్య బాల రాముని చిత్రపటం మరియు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తగా చేరి తర్వాత భారతీయ జనతా పార్టీలో సామాన్య పార్టీ కార్యకర్తగా పనిచేయడంతో ఒక గిరిజన యువకునికి రాష్ట్రస్థాయిలో పదవి రావడం కేవలం బిజెపిలోనే సాధ్యమని అన్నారు. దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమ పథకాలలో అవినీతి రాజ్యమేలిందని, రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తారన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని, అవినీతి మచ్చలేని బిజెపి ప్రభుత్వం మరొకసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరసింహా, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు రవి గౌడ్, వివేకానంద, నరేష్ గౌడ్,చందు ముదిరాజ్, రామ్ రెడ్డి, శివ, చింటూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చాగాపురం గ్రామంలో సీసీరోడ్డుకు భూమిపూజ చేసిన రుక్మందర్ రెడ్డి




**ఆలంపూర్ డివిజన్( ప్రజాజ్యోతి )ఫిబ్రవరి 26:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ ప్రోత్సాహంతో చాగాపురం గ్రామం లో 5 లక్ష్యల రూపాయలతో సీసీ రోడ్డు భూమి పూజ చేసి ప్రారంభించిన మండల అధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలోఎర్రవల్లి మండల అధ్యక్షుడు పుటాన్ దొడ్డి వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, మైనార్టీ అధ్యక్షుడు అల్లా బకాష్ ,ఎంపిటిసి రాముడు, కాజా, శాంతన్న, మల్లి గౌడు, ఇటిక్యాల రామచంద్రారెడ్డి, జింకలపల్లి రుక్మానందరెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులు ప్రారభించిన కాంగ్రెస్ కార్యకర్తలు



**రాజోలి, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి :** రాజోలి మండలంలోని ముండ్లదిన్నె గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణం కొరకు అలంపూర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. అనంతరం గ్రామభివృద్ధి కోసం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు అభినందనలు తెలుపుతూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో సహకార డైరెక్టర్ వెంకట్రామన్ గౌడ్, విద్యకమిటి చైర్మెన్ పెద్దింటి నాగేష్, మాజీ ఎంపిటిసి పక్కిరన్న, నరసింహులు, దేవరాజు, మహేష్, గౌండదేవరాజు, పురుషోత్తం, రాజు, అంజి, చిన్న ఉస్సేన్, పెద్ద నాగరాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో దేశాలకు సాయం చేసిన ఘనత ప్రధానమంత్రి మోదీది

– బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటలరాజేందర్





**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర సోమవారం సాయంత్రం సిద్దిపేటకు చేరుకుంది. సందర్భంగా పట్టణంలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుండి వెంకటేశ్వర ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సభలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నోఎన్నికల్లో అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా సవాలు విసిరారు. దేశాలకు సాయం చేసిన ఘనత మోదీది అన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు ప్రపంచంలో ఎన్నో దేశాలు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని అన్నారు. ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీది అన్నారు. పార్లమెంట్ఎ న్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేస్తే ఏమి ప్రయోజనం ఉండదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం హామీ మినహా మిగతా హామీలు అమలు కాలేదన్నారు. 6 గ్యారంటీల అమలు సాధ్యం కాదన్నారు.

**కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి**
**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ**

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారానే అభివృద్ధి పనులు జరిగాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. దేశంలో మరోసారి మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని ప్రజలు గెలిపించాలని సూచించారు. మోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, దారం గురువారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుసురేష్ గౌడ్,బొమ్మగోని పద్మ లింగం గౌడ్, తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టలను సందర్శించిన పిడిఎస్‌యు నాయకులు





**గద్వాల్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26:** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ ను సందర్శించిన సందర్భంగా పిడి ఎస్ యు రాష్ట్ర నాయకుడు హలీం పాషా విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న నాయకులు విద్యార్థులు మాట్లాడుతూ.. ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 630 మంది విద్యార్థులు ఉన్న మూత్రశాలలు ఆరు మాత్రమే మేడం తో విద్యార్థులకు సరిపోవడంలేదు, విద్యార్థులు చాలాఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు విద్యార్థులు. అలాగే విద్యార్థులకు సరిపడే తరగతుల గదులు లేక చాలా ఇబ్బందులకు లోనవుతున్నాము. విద్యార్థులకు డైనింగ్ హాల్ లేకపోవడంతో ఎండకు కూర్చొని భోజనం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పి డి ఎస్ యు నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీ వారితో మాట్లాడడం జరిగింది ,అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని అన్నారు పాఠశాలకు అలాగే మీ తల్లిదండ్రులకు,గురువులకు ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే మూత్రశాలలు,డైనింగ్ హాల్ విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. అని విద్యార్థులకు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో పిడి ఎస్ యు నాయకులు అమీర్, చందు,తదితరులు పాల్గొన్నారు.

# ఎ'నిబద్ధత' కల్గిన నేత 'జిల్లా శంకర్ గుప్తా' : వీకె మహేష్





**మౌలాలి, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):** నిబద్ధత' కల్గిన సీనియర్ నేత జిల్లా శంకర్ గుప్తా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకే మహేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మౌలాలి జవహర్ నగర్ లో జరిగిన టీడీపీ రాష్ట్ర ఆర్గ నైజింగ్ సెక్రటరి జిల్లా శంకర్ గుప్తా 'దశ దిన కర్మ'కు హజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. అంతకు ముందు మృతుని కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వీకె మహేష్ మాట్లాడుతూ.. మిత్రుడు జిల్లా శంకర్ మృతి బాధా కరమన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి, తుది శ్వాస విడిచే వరకు ఆ పార్టీలోనే ఉండి సేవలందించారన్నారు. ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా, ఎంత మంది తెలుగుదేశం పార్టీని వీడినా ఆయన మాత్రం టీడీపీలోనే కొన సాగారన్నారు. రాజకీ యాలలో మంచి నైతిక విలువలు, ఓ మంచి క్రమ శిక్షణ కలిగిన నేత జిల్లా శంకర్ అని,ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటా రని కొనియాడారు. అంకి త భావంతో పని చేస్తూ, మున్సిపల్, మండలం, నియోజకవర్గం,రాష్ట్ర స్థాయిలో వివిధ కీలక పదవులను చేపట్టారని తెలిపారు. ప్రజల సమస్య లను సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకుని వెళ్ళి, వాటి పరిష్కారానికి పాటుపడుతూ, తెలుగు దేశం పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేశార ని, జిల్లా శంకర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణించిన రోజున తాను లండన్ లో ఉండటంతో రాలేకపోయా నని విచారం వ్యక్తం చేశా రు. జిల్లా శంకర్ గుప్తా ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో మృతుని భార్య జిల్లా రమామణి గుప్తా, కుమా రులు జిల్లా శ్రీనివాస్,జిల్లా సంతోష్, కుమార్తెలు– అల్లుళ్ళు భాను– సునీత, అనిత– లక్ష్మణ్, బీజేపీ నేతలు మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగ దీష్ గౌడ్, వెంకటేష్ ముది రాజ్, టీడీపీ నాయకులు బత్తిని నరసింహగౌడ్, నరేష్ ముదిరాజ్, పితాని సత్యనారాయణ,రవీందర్ తదితరులున్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌కి ఆహ్వానం



**అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 26:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్లో రాబోయే మార్చి నెల 8న నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా సోమవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, దేవస్థానం ఈవో పురేందర్ కుమార్ కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఐదవ శక్తిపీఠమైనటువంటి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో ఎన్నికల ముందు బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని సీఎంకు గుర్తు చేశారు. మాహ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను తప్పకుండా రావాలని కోరడం జరిగిందని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో సీఎం రేవంత్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ శర్మ ,సీనియర్ అసిస్టెంట్ చంద్రయాచారి, సిబ్బంది వినయ్, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు : డీసీ రాజు




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్థానిక సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మల్కా జిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో డిసీ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజావాణి లో ప్రజల నుంచి 5 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పా రు. వీటిలో పన్నుల విభాగం: 2, శానిటేషన్ విభాగం: 1, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి : 2 ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు. ఈ సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించా లని ఆయా విభాగాల అధికారులను ఆయన ఆదేశించనున్నట్లు డీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ కె హౌసింగ్ సొసైటీలో భూ కబ్జాలను అరికట్టండి సార్

– ప్రజావాణిలో అధికారులకు, 'కార్పొరేటర్' ఫిర్యాదు

– సమస్యలు పరిష్కరించకపోతే 'ధర్నా' తప్పదు: కార్పొరేటర్



**మౌలాలి, ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):** మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న కబ్జాలను అరికట్టాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. సోమవారం ఆమె కాలనీ వాసులతో కలిసి, ప్రజావాణి కార్యక్ర మంలో మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి. రాజుకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట ర్ మాట్లాడుతూ...ఆర్ కె హౌసింగ్ సొసైటీలో నిరాటంకంగా కొనసాగుతున్న భూ కబ్జాలను అధికారులు ఇకనైనా నియంత్రించాలన్నారు. అలాగే డివిజన్ పరిధి లోని ఆండాళ్ నగర్, ఆర్టీసీ కాలనీలలో తవ్వి వదిలేసిన రోడ్ల పనులను తక్షణమే చేపట్టాలని కోరారు. లేని పక్షంలో తాను, కాలనీ ప్రజలతో కలిసి 'ధర్నా' చేస్తానని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హెచ్చరించారు. డీసీని కలిసి ఫిర్యాదు చేసిన వారిలో ఆర్ కె హెచ్ కాలనీ, ఆండాళ్ నగర్, ఆర్టీసీ కాలనీల సభ్యులు, మహిళ అసోసి యేషన్ సభ్యులు పాల్గొ న్నారు.

## కాంగ్రెస్ మల్కాజిగిరి బి బ్లాక్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలిగా గౌసియా బేగం నియామకం



మల్కాజిగిరి, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలిగా గౌసియా బేగం నియమితులై నా రు. ఈ మేరకు సోమవా రం ఆమె, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ మహిళా చీఫ్ ఆర్గనైజర్ భవానీ త్రివేది చేతుల మీదుగా నియా మక పత్రం అందుకున్నా రు. ఈ సందర్భంగా గౌసియా బేగం మాట్లాడు తూ..తాను చేసిన సేవ లను గుర్తించి, తనపై ఎంతో నమ్మకం ఉంచి, తనకు అప్పగించిన పదవీ బాధ్యతలను సమర్ధ వం తంగా నిర్వహిస్తానన్నా రు. తనకి పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర సేవా దళ్ మహిళా చీఫ్ ఆర్గ నైజర్ భవానీ త్రివేదికి కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహి ళా సేవాదళ్ రాష్ట్ర కార్య దర్శి, మోమిన్ సఫియా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు వీణా మా ధురి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట..!

### – షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, శివకుమార్, లింగం గౌడ్, అంజయ్య, జంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యం వెంకటరెడ్డి, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు

### – ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 42 లక్షల రూపాయల సిఆర్ఎస్ నిధులు కెటయించిన రహేజా గ్రూప్

### – ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ, రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): రహేజా గ్రూప్ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.42 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో అదనపు కొత్త భవనం ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కృషి చేస్తున్నారని వారి సహకారం తో సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని ,దానిలో భాగంగా సోమవారం అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో నిర్మించిన కొత్త భవనం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని,వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం అని,అతి తక్కువ సమయంలో భవనం నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం చాలా అభినందనియం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ వర్క్స్,శానిటరీ ఆరెంజ్మెంట్స్, త్రాగు నీరు, ఎలక్ట్రిసిటీ మొదలగు మౌలిక సదుపాయాలఏర్పాటు చేస్తామని,ప్రజలకు అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసింది అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యరంగం కు పెద్దపీట వేశారు అని,తెలంగాణ వచ్చిన తర్వాత మాజీ సీఎం కెసిఆర్ ప్రజారోగ్యం మీద దృష్టి సారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించేందుకు పూనుకున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులు,వైద్యం కోసం వచ్చేవారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఎంపి రంజిత్ రెడ్డి కి,సహకరించిన రహేజా గ్రూప్ కు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్ ,విరేశం గౌడ్,రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు ,జనార్దన్ రెడ్డి, పద్మారావు, మహిళా నాయకురాళ్లు ముంతాజ్ బేగం, భాగ్యలక్ష్మి, జయ, సుజాత, శశికళ, దివ్య, నిరూప, సబియా, గౌసియా, కుమారి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ

### – చన్వెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

### – మహేందర్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి): తను చదివిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉ ందని పాఠశాల పూర్వ విద్యార్థి మహేందర్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి మహేందర్ రెడ్డి తన చదువుకున్న పాఠశాలకు 22 వేల రూపాయల విలువ గల మైక్ సెట్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉ న్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీధర్ మహేందర్ రెడ్డిని అభినందించి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ విద్యార్థులు దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి రాము నాయుడు లక్ష్మి బసవరాజు రవి బానప్ప పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం అంగన్వాడి చిన్నారులకు పలకలు పంపిణీ





చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి): చేవెళ్ల వాస్తవ్యులు, కీర్తిశేషులు అత్తెల్లి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భవాని జగన్నాథ్ రెడ్డి, మౌనిక శ్రీనాథ్ రెడ్డి,లు వారి కుమారులు శ్రీమాన్ రెడ్డి శ్రీ నికేత్ రెడ్డిల చేతుల మీదుగా చేవెళ్ల మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు పలకలు, బలపాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుంటామని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులను అంగన్వాడి టీచర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లు ప్రవీణ, ఉమారాణి, అఫీయా, జంగమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డా మల్లురవి ప్రకటించాలి: అజీజ్ వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



(ప్రజా జ్యోతి ఫిబ్రవరి26/ తలకొండపల్లి) ఎన్నో ఏళు ్లగా కాంగ్రెస్ పార్టీ కోసం నమ్మకంగా పనిచేస్తూ,గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం నిస్వార్ధంగా పని చేసి, సీనియర్ నాయకులు గా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంతి గా ఉన్నా గౌరవ శ్రీ రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ,పార్టీలో సమస్య ఉన్నా ప్రతి చోట పెద్దన్న పాత్ర పోషిస్తూ సమన్వయ పరుస్తూ పార్టీ ముందుకు నడుపుతూ,సామాన్య ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే డా.మల్లురవికి నాగర్ కర్నూల్ అభ్యర్థిగా ప్రకటించాలి. డా.మల్లురవిని ఎంపీగా ప్రకటించుకొని, గెలిపించికొని వారు పార్టీ కోసం పనిచేసిన కష్టానికి బదులుగా తగిన గౌరవాన్ని ఇచ్చే బాధ్యత కాంగ్రేస్ పార్టీ పైన,నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నిఖార్సైన కాంగ్రేస్ కార్యకర్తలపైన ఉంది అని ఒక కాంగ్రేస్ పార్టీ కార్యకర్తగా భావిస్తున్నాను.

## మల్లప్పగుటపై 1 లక్ష 37 వేలు పలికిన వేలంపాట

(ప్రజా జ్యోతి ఫిబ్రవరి26/ తలకొండపల్లి) తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామపంచాయతీకి సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో 1లక్ష 37 వేల రూపాయలు పలికినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కుమ్మరి యాదగిరి అనే వ్యాపారి కొబ్బరికాయల వేలాన్ని 80 వేలకు, కడ్తాల్ నాగరాజు లడ్డు పులిహోరను 41 వేలకు, కూల్ డ్రింక్స్ వాటర్ ప్యాకెట్లను ఎన్ రమేష్ అనే వ్యక్తి 5 వేలకు, మంగలి మల్లయ్య అనే వ్యక్తి కళ్యాణ కట్టను 11 వేలకు పాట పాడి దక్కించుకున్నాడు. ప్రతి సంవత్సరం ఈ దేవాలయ సన్నిధిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలంపాటలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని ఆలయ ముఖ్య కార్యనిర్వాహకులు కల్లు పెంటారెడ్డి, కోగురు మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, మల్యానాయక్ ,రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వేద జ్ఞానంలో మిళితమైన సంపూర్ణ విద్య

– ఘనంగా ఎన్ఐఓఎస్ 6వ వార్షికోత్సవ వేడుకలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** మాడుగుల శశిభూషణ సోమయాజి నేతృత్వంలో ఉన్నతాశయం, ఉన్నత లక్ష్యంతో నడిచే విద్యారణ్యం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్(ఎన్ఐఓఎస్) 6వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మాత్రమే గాకుండా శాస్త్రీయ సంగీతం, క్రీడలు, అథ్లెటిక్స్, ఆటలు, మార్షల్ ఆర్ట్స్, అవసరమైన జీవిత నైపుణ్యాలతో సహా వివిధ కార్యకలాపాలలో నిమగ్నమై, సంపూర్ణ వృద్ధిని సాధించేందుకు ఇక్కడ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథులుగా శాంత బయోటెక్ వ్యవస్థాపకులు కె.వరప్రసాద్ రెడ్డి, అఖిల భారతీయ ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలె శ్యామ్ కుమార్, దక్కన్ ల్యాండ్ వ్యవస్థాపకులు, పర్యావరణవేత్త, విద్యావేత్త డా.వేదకుమార్ మణికొండ, ఋగ్వేద ఘనాపాఠి, నరేంద్ర కప్రే, విరించి హాస్పిటల్స్ చైర్పర్సన్, భరతనాట్యం నర్తకి కె.మాధవి లత, సిగ్నిటీ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సివి.సుబ్రహ్మణ్యంతో హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను సత్కరించారు. విప్రో, క్యాప్జెమినీ, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి ప్రముఖ కార్పొరేట్లకు చెందిన నిపుణులు శ్రీ సోమయాజి ఉన్నతాశయం కోసం తమ సమయాన్ని, నిబద్ధతను అందజేస్తున్నారన్నారు.

# స్నేహితుల చేతుల మీదుగా వినఆర్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ

– విఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** విఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్–2024 ను జీఐసీటీ 93 బ్యాచ్(సహవిద్యార్థుల) సమక్షంలో విడుదల చేసినట్టు డాక్టర్ నవీన్ వల్లం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎమ్మెల్యేలు లేదా ప్రముఖుల చేతుల నుండి క్యాలెండర్ను ఆవిష్కరింపజేసే వాడినని, కానీ ఈసారి వినూత్నంగా 30 ఏళ్ల జీఐసీటీ స్టూడెంట్స్ గూడూరు కాలేజ్ అల్యూమినియం ఫంక్షన్లో కలుసుకుని క్యాలెండర్ ఆవిష్కరించినట్లు తెలిపారు. డాక్టర్ నవీన్ వల్లంకు కరోనా సమయంలో స్నేహితులు అతనికి, అతని కుటుంబానికి సహాయం చేశారని తెలిపారు. తన స్నేహితుల పట్ల గౌరవం, కృతజ్ఞతా భావానికి చిహ్నంగా అతను వారి చేతుల మీదుగా ట్రస్ట్ క్యాలెండర్ను విడుదల చేసినట్లు తెలిపారు. 30 ఏళ్ల తర్వాత తన క్లాస్మేట్లను కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు.

# వాంబే కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో డ్రైనేజీ లైన్ సమస్యగా ఉందని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సోమవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ తో కలిసి వాంబే కాలనీలో పర్యటించి పాదయాత్ర చేస్తూ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాంబే కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వాంబే కాలనీకి ఇప్పటికే నూట అరవై మీటర్ల డ్రైనేజీ లైన్ అమలైందని, నిర్మాణ పనులు అతి త్వరలో మొదలుపెడతారని అన్నారు. ఈ నూట అరవై మీటర్ల కాకుండా కాలనీకి ఇంకా ఎంత మేరకు డ్రైనేజీ లైన్ అవసరం పడుతుందో ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, వెంకటేష్, వేణు గోపాల్, నరసింహ, వేణు, శ్రీకాంత్, ముస్తఫా, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

– దాదాపుగా 200 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

– పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జ్ బీమ్ భరత్





**చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బీమ్ భరత్ అన్నారు.చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోనే బిఆర్ఎస్ పార్టీకి మల్కాపూర్ గ్రామం కంచుకోటగా ఉండేది. కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టింది.సోమవారం మల్కాపూర్ గ్రామంలో దాదాపు 200 మంది బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి,చేవెళ్ల ముడిమ్యాల చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి,బక్క రెడ్డి యాదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ శివరాజు,చాకలి వెంకటేష్ అధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.భీమ్ భరత్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో చేవెళ్ల నియోజకవర్గంల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని,రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నచ్చి పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. నాయకుల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతో ఉంటుందని నమ్మకంతో పార్టీలోకి పెద్ద ఎత్తున వస్తున్నారని చెప్పారు. గత టిఆర్ఎస్ పాలనలో ప్రజలు, ఆ పార్టీ కార్యకర్తలు పడ్డ ఇబ్బందులను తమకు చెప్పి బాధ పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, రాములు, కేసారం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, కుంచం శివకుమార్ గుప్త, పెంట రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నేషనల్ కో ఆర్డినేటర్ కర్ణకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, వార్డు మెంబర్ అశోక్ గౌడ్, బైండ్ల శంకరయ్య, బక్క రెడ్డి మల్లారెడ్డి, బక్క రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఉమర్,చామంతి జంగయ్య, కె యాదగిరి గౌడ్, రవీందర్ రెడ్డి, సిహె చ్ శ్రీశైలం, సిహె చ్ మల్లేష్, కే మల్లేష్ గౌడ్, ఎం మహేందర్ గౌడ్, ఎన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్డింగ్ కార్మికుడు చంద్రశేఖర్‌కి నష్టపరిహారం అందజేత

– బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ ఇండస్ట్రీ ఏరియాలో ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్, సర్వేశ్వరరావు వద్ద, పనిచేస్తున్న చంద్రశేఖర్ వెల్డింగ్ కార్మికుడు బాలానగర్ వసంత టూల్స్ కంపెనీలో రోజువారి పనిలో భాగంగా షెడ్డు వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం జరిగింది. ఆ చంద్రశేఖర్ అనే కార్మికునికి రెండు చేతులకు గాయాలు కావడంతో వెంటనే అక్కడ పనిచేసే తోటి కార్మికులు అతన్ని హాస్పిటల్లో చేర్పించారు. ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్ సర్వేశ్వరరావు ఆ కార్మికునికి ఆసుపత్రి చికిత్స రెండు లక్షల రూ. 60 వేల రూపాయలతో వైద్యం చేయించారు. చంద్రశేఖర్ బాధితునికి గాను కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్ సర్వేశ్వరరావు తో మాట్లాడి బెడ్ రెస్ట్ మరియు కుటుంబ ఖర్చులకు చంద్రశేఖర్ కి లక్ష డెబ్బై వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నాకు మాకుటుంబ సభ్యులకు రోజువారి ఖర్చులకు డబ్బులు ఇప్పించిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కళాశాలలను ముట్టడిస్తాం

– బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తామని బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగా మాట్లాడుతు ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని ఆయన అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే కళాశాలల ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యజమాన్యాలకు ఆయన హెచ్చరించారు. అలాగే విద్యార్థులు పరీక్షలను ఆరోగ్యవంతమైన వాతావరణంలో మానసిక ఒత్తిడి లేకుండా వ్రాసే విధంగా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని ఆయన కోరారు.

## దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన నాయకుడు మోదీ

– విజయ సంకల్ప యాత్రలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** విజయ సంకల్ప యాత్ర లో భాగంగా చిత్తరామ్మ దేవాలయ ప్రాంతంలో వేయిలాది మందితో జన సంద్రంగా మారింది. దేశం కోసం మోడీ, మోడీ గెలుపు కోసమే మనం అంటూ.. మరో సారి మోడీ సర్కార్ అనే నినాదాలతో మూసాపేట్ సర్కిల్ మారుమోగింది. ఈ విజయసంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జాతీయ నాయకులు పి మురళీధర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిపిన నాయకులు మన ప్రధాని మోడీ అని, బీజేపీ అధికారం చెప్పట్టిన కానుండి ప్రజలంతా సుఖ శాంతులతో జీవిస్తున్నారని, గత కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో ఉగ్రవాదుల బాంబు దాడులలో అనేక మంది ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాంగ్రెస్ హయాంలో చిన్నపిల్లలు వేసుకునే డైపర్ల నుండి అంతర్జాతీయ కంపెనీలలో తయారయ్యే వస్తువుల వరకు ప్రతి దాంట్లో స్కాములు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధని దూషించారు. 2జి స్కాం 3జి స్కామ్ ఇలా చెప్పుకుంటూ పోతే అది కాంగ్రెస్ పార్టీ కాదని స్కాం రేస్ పార్టీ అవుతుందని వారు హేళన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలను బానిసలుగా చూసిన సంఘటనలను అనేకమని గుర్తు చేశారు, అవినీతి లేని ఎలాంటి మచ్చలేని నిస్వార్ధంగా పరిపాలిస్తున్న మన మోడీ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వారికి వెన్నుదండి ఉ ఒడి అభ్యర్థి ఎవరైనాప్పటికీ మన మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిజెపిని గెలిపించాలని వారు ప్రజలకు విన్నవించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యారావు, బిజెపి సీనియర్ నాయకులు తుము శైలేష్, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## టీఎఫ్ డబ్ల్యూజే-2024 డైరీని ఆవిష్కరించిన భూక్య హరిరామ్

– హరిరామ్‌కు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు సగరపు ప్రసాద్



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని కాలేశ్వరం ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ భూక్య హరిరామ్ ఎర్రమంజిల్ తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా హరీ రామ్ కు సగరపు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వినతి

– ఎమ్మెల్యేను కలిసిన భవన నిర్మాణ సాధన సమితి నాయకులు

– అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ



**యాచారం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో ఆ నాయకులు సోమవారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని తన నివాసంలో కలిసి వినతి అందజేశారు. ఆ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి స్థల కేటాయింపుతోపాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని భవన నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అయ్యప్పతో ఫోన్లో సంభాషించారని ఆ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యత వహిస్తూనే వారి అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తప్పకుండా భవనాన్ని మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి స్థల కేటాయింపుతో పాటు భవన నిర్మాణానికై నిధులు మంజూరు కోసం వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ఆ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమితి కన్వీనర్ బోడ కృష్ణ, కో కన్వీనర్లు సిద్దాపురం శ్రీకాంత్, జోగు కృష్ణ బండిమీది కృష్ణ మాదిగ, కాళ్ళ జంగయ్య, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య తదితరులు ఎమ్మెల్యేకు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## ఊరూరా ఆగని బెల్ట్ షాపులు దందా!

– కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేరేనా !

– గ్రామీణ పేద ప్రజల జీవితాలు బాగు పడేనా!

– పార్టీ గెలచి రెండవ నేలలోకి వస్తున్నా, బెల్ట్ షాపుల రద్దు

– కేసుల నమోదుకు చర్యలు ఏమయ్యాయి – ప్రశ్నిస్తున్న మహిళలు

**మునిపల్లి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఏరులై పారుతున్న బెల్ట్ షాపులను నివారిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు మునిపల్లి మండలంలో నోచుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బుదేరా చౌరస్తా తాటిపల్లి గ్రామాల్లో వైన్స్ షాపులు ఉన్నాయి. ఈ వైన్ షాపుల ద్వారా మండలంలోని గ్రామాలకు ఇంకా సరఫరా అవుతూనే ఉంది. గ్రామాల్లో బెల్ట్ షాపులను నివారిస్తే మా బ్రతుకులు బాగుపడతాయని ఆశించిన మహిళలు ఇప్పుడు నిరాశే ఎదురవుతుందని మహిళలు ఆరోపిస్తున్నారు. కిరాణం షాపులు, హోటళ్లలో, కళ్ళ దుకాణాలు తదితర ప్రదేశాల్లో వైన్ అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలంటున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో కొనసాగుతున్న వైన్స్ బెల్ట్ షాపులను నిలిపివేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## దమ్మాయిగూడ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జోరు

– నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పెంట్ హౌస్‌ల నిర్మాణాలు

– అడిగితే నేనుపోయి కూలగొట్టాలా అని ప్రశ్నిస్తున్న కమిషనర్

– అందినకాడికి దండుకుంటున్న మున్సిపల్ కమిషన్

– నోటీసుల పేరుతో పబ్బం గడుపుతున్న మున్సిపల్ కమిషనర్








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా పోతుందని, నిబంధనలను ఉల్లంఘించి జీరో పర్మిషన్ తో అక్రమంగా రెండు, మూడు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. దమ్మాయిగూడ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పర్యవేక్షణ లోపంతోనే బౌల్లాంతస్తుల నిర్మాణాలు ఆపై పెంట్ హౌస్ లు కడుతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి 7వ వార్డు లోని ప్రగతి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా పెంట్ హౌస్ లు జోరుగా కొనసాగుతున్నాయి. దమ్మాయిగూడ మున్సిపల్ లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను స్థానిక నాయకులు, అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రగతి నగర్ లో స్థానిక కౌన్సిలర్ రాజకీయ నాయకుడి ఒత్తిళ్లతోనే ఇటీవల కొన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న అధికారులు పరిధిలోని చేపడుతున్న నిర్మాణాలన్నిటిపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని, నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న బౌల అంతస్తులు నిర్మాణాలన్నింటిపై చర్యలు తీసుకోవలసిన అధికారులు మాములకు లొంగి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు అని అనుమానాలు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలకు నామమాత్రపు అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతూ, అదనపు అంతస్తుల నిర్మాణాలు వెలుస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దమ్మాయిగూడ సర్కిల్ పరిధిలోని చేపట్టే అక్రమ పెంట్ హౌస్ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# బోడుప్పల్ 5వ డివిజన్లో నూతన తార్ రోడ్డు శంకుస్థాపన

– సుమారు 16 లక్షల నిధులతో ఎన్ఐఎన్ కాలనీలో తార్ రోడ్డు

– డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతర కృషి – కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి ఫిబ్రవరి 26ప్రజాజ్యోతి** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ఎన్ ఐ ఎన్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీక్లీ మార్కెట్ వరకు నూతన తార్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ సుమారు 16 లక్షల నిధులతో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డు ప్రజల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మిస్తున్నామని, వేసవిని దృష్టిలో పెట్టుకుని డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేశామని, నిరంతర ప్రజాసమస్యలపై దృష్టి సారించి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5వ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, డివిజన్ అభివృద్ధిలో సహకరిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,పాలకవర్గ సభ్యులకు డివిజన్ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి,మాధవ రెడ్డి,రవీందర్ రెడ్డి, ఆటో సత్యం,గణేష్,బ్యాంక్ మల్లయ్య గోపిరెడ్డి,రాధిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల వేధింపులు

– టిఆర్ఎస్వి విద్యార్థి యువజన సంఘం నాయకులు కొండ్రు ప్రభాకర్

– ఫీజులతో ఇబ్బందులు పెడుతున్న కళాశాలలు, పాఠశాలలు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** ఫీజుల నేపథ్యంతో పిల్లలకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలలో, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్వి విద్యార్థి యువజన సంఘం నాయకులు కొండ్రు ప్రభాకర్ అన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ .. ఇంటర్ విద్యార్థులకు ఈనెల 28 నుండి, పదవ తరగతి విద్యార్థులకు మార్చి 18 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజుల నెపంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే హాల్ టికెట్లు జారీ చేసినా ఫీజు సాకుగా చేసుకుని యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తమకు పరీక్ష కేంద్రాలు ఎక్కడ కేటాయించారో తెలుసుకోలేకపోతున్నారని తల్లిదండ్రులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇది చూస్తూ ప్రభుత్వ అధికారులు కూడా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఇలాంటి కళాశాలలు, పాఠశాలలపై తక్షణమే చర్యలు ప్రభాకర్ తీసుకోవాలని కోరారు.

# షాబాద్ మండలం మన్మరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ





**– మన్మర్రి గ్రామ మహిళ కమిటీలను కిసాన్ సేల్ అధ్యక్షులు బండ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతి భీమ్ భరత్**

**– రంగా రెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్, మరియు ఏ బ్లాక్ ప్రసిడెంట్ పీసరి అనిత సురేందరు రెడ్డి, షాబాద్ మండలం మహిళా అధ్యక్షురాలు పల్లాటి అశ్విని మరియు మహిళలందరి సమక్షంలో మహిల కమిటీ వేయడం జరిగింది**

**షాబాద్ ప్రజాజ్యోతి ప్రతినిధి(26.02.2024)** షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీలను వేసిన జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతి భీమ్ భరత్. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షరాలు పీసరి అనిత మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని చేవెళ్ల నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్,చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షురాలు పీసరి అనిత,మహిళా సమాఖ్య అశ్విని,మన్మర్రి మహిళ అధ్యక్షురాలు కాకరజాల అంజమ్మ,ఉపాధ్యక్షురాలు వడ్ల సువర్ణ, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నాగమని,కార్యదర్శి,%బా%పావని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలరాజ్, అర్క వెంకట్రాంరెడ్డి,వడ్ల చారి, నవీన్ రాములు,మహేష్,రామచంద్రయ్య, శంకరయ్య, యాదయ్య, బిచ్చప్పయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఖల్ నాయక్.. కౌన్ ఆతా బై..అనేదేవ్ దేఖేంగే..

– నాగారం మున్సిపాలిటీలో వెలుగులోకి వచ్చిన నాయక్ బాగోతం

– యజమానిని బ్లాక్ మెయిల్ చేస్తున్నా రియల్టర్

– ఎవ్వరు వస్తారు రానియ్ ! చూసుకుంటా! ఏం చేసుకుంటావో చేసుకోపో

– బెదిరిస్తున్న బిల్డర్ నాయక్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26 :** నాగారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారిపోతుంది.. ఒకవైపు గత ప్రభుత్వం లో అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డ అధికారులకు తగిన శిక్షలు పడుతున్న ఇంకోవైపు రాజకీయ అండ దండలు చూసుకుని మునిసిపల్ అధికారులు చైర్మన్లు అండగా నిలబడుతూ అక్రమ నిర్మాణాలకు దారులు తెరుస్తున్నారు. ఇదేందని ప్రశ్నించిన వారికి సమాధానాలు ఉండవు.. ఏం చేసుకుంటావో చేసుకో పో..? అని వక్ర బుద్ధి పోకడలు... నాగారం మున్సిపాలిటీలో జోరుగా నిర్మాణాలవుతున్నాయి....ఒకవైపు అక్రమ నిర్మాణాలు, ఇంకోవైపు రియల్ ఎస్టేట్ దందాలు జోరుగా కొనసాగుతున్న పర్మిషన్లు లేకుండా ఇష్టారీతిగా అక్రమ కట్టడాలను కడుతున్న పట్టించుకోని మునిసిపల్ అధికారులను ఏమనాలో మీరే ఆలోచించుకోండి... ఖల్ నాయక సినిమాలో హీరో చేస్తే.... ఇక్కడ మరో ఖల్నాయక్ పుట్టుకొచ్చి రౌడీ యుజాన్ని చెలాయిస్తున్నాడు...ఎవ్వరు వస్తారు రానియ్ !?చూసుకుందాం!? ఏం చేసుకుంటావో చేసుకోపో ...అంటు అటు అధికారులకు ఇటు ఇంటి ఓనర్ ను బెదిరింపు ధోరణికి దిగుతున్న సాక్షాత్ నాగారం మున్సిపల్ కమిషనర్ కు కంప్లైంట్ అందించిన, ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో నాగారం మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తుంది అంటే సిగ్గుపడాలో..! తల దించుకోవాలో ఏమనాలో అర్థం కావటం లేదని స్థానిక ఇంటి యజమాని తన ఆవేదనను వెలగక్కుతున్నాడు. ఇక వివరాల్లో కెళితే ...నాగారం మున్సిపాలిటీ నాగారం మెయిన్ రోడ్డు హవిసా రెస్టారెంట్ పక్కన ఉన్న ఇదిగో ....జిం5,1/2 అంతస్థుల ఈ పెద్ద బిల్డింగు అక్రమ నిర్మాణానికి అడ్డంగా మారిపోతుంది... మునిసిపల్ పర్మిషన్ అక్కర్లేదు!? మునిసిపల్ అధికారులు ఇటువైపు చూడరు? ఎవరు ఏం చేసుకుంటారో పోండి...? అనే రీతిలో..నాగారం మున్సిపాలిటీ లోని నాగారం మెయిన్ రోడ్డు హవిసా రెస్టారెంట్ పక్కనే ఉన్న ప్లాట్ నెంబర్ 10 లోని 678 గజాల భూమిలో జి ప్లస్ టు పర్మిషన్తో నాలుగు అంతస్తుల భవనం మీకు గతంలో కనిపించేది... కానీ ఇప్పుడు అది 6 1/2 అంతస్తుల భవనంగా మారిపోయింది. స్థానిక ఇంటి యజమాని ఆరోపణల ప్రకారం గతంలో జి ప్లస్ టు పర్మిషన్ తో ఉన్న నాలుగు అంతస్తుల భవనం శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి నాయక్ అనే వ్యక్తికి పైన రెండు అంతస్తులను అమ్మి వేశాడు. కింద ఉన్న రెండు అంతస్తులో ఆరోపణ చేసిన వ్యక్తి నివసిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో పైన రెండు అంతస్తులు ఉన్న నాయక్ తన వక్రబుద్ధిని చూపిస్తూ కింద ఉన్న రెండు అంతస్తుల భవనాన్ని కూడా తానే దక్కించుకోవాలని సదరు వ్యక్తి దగ్గరికి వెళ్లి నీ పేపర్స్ ను బ్యాంకులు కొలెస్ట్రాల్లో పెట్టి నవు కదా వాటిని విడిపిస్తూ నీకు "రెండున్నర కోట్ల రూపాయలను ఇస్తా"! అంటూ ఆశ చూపి ఒక పత్రాన్ని తనతో రాయించుకొని 10 రోజుల్లో నీకు డబ్బులు ఇస్తాను అంటూ మాయ మాటలు చెప్పి గత పది నెలలుగా న తా ం ు ు న ్త న్నా డ ని ఆరోపణదారుడు పూర్తి వివరాలను అందిస్తున్నాడు. ఇప్పుడే అసలు సమస్య మొదలైంది.. సదరు నాయక్ అనే వ్యక్తి తక్కువకు అంటే 30 లక్షలకు బిల్డింగ్ తీసుకొని పూర్తిగా మెం-ుత్తం బిల్డింగునే కాజేయాలని చూస్తూ నాలుగు అంతస్తులున్న భవనంపై ఐదున్నర అంటే మూడు ఫ్లోర్ల కు పైగా అక్రమ నిర్మాణానికి తెరలేపాడు. నాయక్ అంటే కల్ నాయక్ అనుకుంటున్నాడో ఏమో తెలియదు కానీ పర్మిషన్ ఉండదు? అధికారులు అంటే లెక్కలేదు? ఎవరేం చేసుకుంటారో చేసుకొని? అంటూ సదరు అదే ఇంటి కింద రెండు అంతస్తుల ఓనర్ కు చుక్కలు చూపిస్తున్నాడు... దీనిపై ఆరోపణ చేస్తున్న సదరు వ్యక్తి కమిషనర్ కు పదేపదే చెబుతున్న పోలీస్ కంప్లైంట్ చేసిన ఎవరొస్తారో రానియ్ దేఖేంగే అంటున్న ఈ కల్నాయకుఎన్ని ఎవరు అడ్డుకుంటారో ఆ దేవుడికే తెలియాలి. నమ్మించి నయవంచన చేస్తూ.. నేనున్నాను అంటూ తన గొంతుని కోస్తున్న ఇలాంటి నవీన నాగరిక సమాజంలో ఎవరిని నమ్మాల్నా వద్ద అనే విషయాన్ని జీర్ణించుకోలేక మామూలు జనం విలవిలలాడిపోతున్నారు... నమ్మితే నట్టేట ముంచే మనుషులను చూసి ఏమనాలో తెలియక నాగారం మున్సిపాలిటీలో ఈ అక్రమ నిర్మాణ దారుడికి అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ సదరు మునిసిపల్ కమిషనర్ కు మున్సిపల్ చైర్ పర్సన్కు చెప్పిన పట్టించుకోకపోవడం, చూస్తే దీని వెనుక రాజకీయ కోణం ఉంది అని ఆరోపణదారుడు బలంగా ఆరోపిస్తున్నాడు... అయితే మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న సదరు సిబ్బంది కళ్ళున్న చూడలేని అధికారులుగా పరిమిషన్ లేని కట్టడాలను చూస్తూ నిలబడిపోవడం వీళ్ళ అసహతనానికి రాజకీయ ఒత్తిడి ఉందా? అనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.. 20 నుంచి 30 లక్షల వరకు ముడుపులు నాగారం మున్సిపాలిటీలోని సదరు పెద్దలకు అందినట్టుగా గుసగుసలు వినపడుతున్నాయి... మొత్తానికి ప్లాట్ నెంబర్ 10, లోని 678 గజాల్లో 51/2 అంతస్తుల భవనానికి పర్మిషన్ లేకపోయినా ఈ ఖల్నాయక్ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేది అధికారులు చూస్తూ నిలబడిపోవడం కాసులకు కక్కుర్తి పడడమేనా అంటూ స్థానికులు నిక్కచ్చిగా నిర్మొహమాటంగా ఆరోపణలు చేస్తున్నారు..

# నాటి తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులు

– ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. జాపాల జడ్పీ హైస్కూల్లో 2010 – 2011 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 15 ఏళ్ల అనంతరం ఒకే చోట అవధులు లేని ఆనందంతో కలుసుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. నాటి తీపి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఇంతటి తీపి జ్ఞాపకాలను ఆస్వాదించేలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు నాటి విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడడం చాలా సంతోషమన్నారు. నాటి తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేని మధురస్మృతులు అన్నారు. అనంతరం ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ నియామకపత్రాలు అందజేసిన హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు షఫియుద్దీన్ ఆమోదించి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షలు మిద్దెల జితేందర్ నియమించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు ఈ రోజు నియామక పత్రాలు అందజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ షఫియుద్దీన్ మరియు కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా జెస్సి పాల్, ఏ బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా ఫలార్ రెహమాన్, బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా విజయ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ సేవాదళ్ అధ్యక్షులుగా పి.కిరణ్ కుమార్, దుండిగల్ మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి బాగిలి, కొంపల్లి మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులుగా సాయి యాదవ్, గాజులరామారం సేవాదళ్ అధ్యక్షులుగా శ్రీకాంత్, జగద్గిరిగుట్ట సేవాదళ్ అధ్యక్షులుగా రషీద్, చింతల్ సేవాదళ్ అధ్యక్షులుగా సందీప్, సూరారం సేవాదళ్ అధ్యక్షులుగా గురుమూర్తి, సుభాష్ నగర్ సేవాదళ్ అధ్యక్షులుగా గుణశేఖర్, కుత్బుల్లాపూర్ సేవాదళ్ అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్, జీడిమెట్ల సేవాదళ్ అధ్యక్షులుగా మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో ప్రతి ఒక్కరు తమ శక్తివంచన లేకుండా పని చేసి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

# 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అంజన్ గౌడ్ నవాబ్ గోపాల్ నరసింహ నాగేష్ యాదయ్య గణపతి నర్సింగ్ మహేందర్ రెడ్డి ప్రసాద్ శ్రీనివాస్ చిన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### గణేష్ నగర్ రిడ్జి టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

# ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్ రిడ్జి టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిట్జ్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీశైలం గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలలో.. మరో రెండు గ్యారెంటీలు అమలు

– రూ.500లకే గ్యాస్.. 200 యూనిట్లు చేవెళ్లలో నేడు సీఎం అంకురార్పణ

– సీఎం రేవంత్ రెడ్డికి పద్మాకర్ రెడ్డి కృతజ్ఞతలు



**చొప్పదండి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల సబ్బండ వర్గాలకు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినటువంటి ఆరు గ్యారంటీలలో భాగంగా ఇదివరకు రెండు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా బహుమతిగా ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా చేవెళ్లలో మరో రెండు గ్యారెంటీ పథకాలకు అంకురార్పణ చేయడం సంతోషకరమని, అందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక 200 యూనిట్ల విద్యుత్ తో పాటు 500 రూపాయలకు సిలిండర్ పథకాలను జాతికి అంకితం చేస్తూ సీఎం ప్రారంభిస్తున్నారన్నారు. ఇటీవలే కేటీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే అధికారం కోల్పోయిన బాధ స్పష్టం గా కనిపిస్తుందన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం గా ముందస్తు ప్రకటిస్తే కాంగ్రెస్ కు 30 సీట్లు వచ్చేవన్న, కేటిఆర్ మాటలను ఖండించారు. ఎన్నికల ముందే సీఎం గా రేవంత్ రెడ్డి ముందే ప్రకటిస్తే ఉంటే కాంగ్రెస్ కు 94సీట్లు వచ్చేవని గుర్తు చేశారు. రేపు రాబోయే ఎన్నికల్లో నీ అయ్యా కొడుకులకు, బావకు దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ ను కరీంనగర్ నుంచి, కవితను నిజామాబాదులో, నువ్వు మల్కాజ్గిరి లో, నీ బావను మెదక్ లో పోటీ చేయలాని సవాల్ విసిరారు. అప్పుడే రేవంత్ రెడ్డి దమ్ము కల్వకుంట్ల కుటుంబానికి మరోసారి తెలుస్తుందన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను బొంద పెట్టింది దమ్మున్న రేవంత్ రెడ్డి కాదా అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కనుమరుగు కావడం ఖాయమని నోరు అదుపులో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే మంచిదని హేతువు పలికారు లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, చొప్పదండి మహిళా పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య,నాయకులు గుర్రం రమేష్, దూస అనసూయ కైలాసపతి, ఆదిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, శేఖర్,అఖిల్,వేణు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై రేవంత్ రెడ్డితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని, అభ్యర్థి ఎవరైనా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపినట్లుగా పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్కే సిరాజ్ హుస్సేన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

